# తెగింపు



-డా. చిక్కాల భాస్కర్రావు

"నిన్ను చంపితేనేగాని నీ పీడ వదలదు సచ్చినోడ... ఎన్నాళ్ళు నన్ను ఏడిపిస్తావు.

కాపురానికి వచ్చింది లగాయుతు ఏడిపించిన రోజే కాని... ఏడిపించని రోజు అనేది లేదు. సంసారంలో తెచ్చిపెట్టేది లేకపోయినా... తాగొచ్చి తందనాలు తొక్కుతూ రోజూ చితకబాదేస్తున్నావు కదర్రా!



నీకు పెళ్ళానైనందుకే కాదర్రా నన్ను ఆడికీ, ఈడికీ రంకు కడుతున్నావు. నీతో సమానంగా కూలికి వెళ్ళి పనిచేసిన డబ్బులు తెచ్చి నీ దోసిట్లో పోస్తి నిన్ను పోషిస్తూంటే తిని పడుకోలేక రోజూ నన్ను కొడతావర్రా...సచ్చినోడా... ఎన్నాళ్ళు సహించాల్రా... మొగుడు అనే గౌరవం ఇక నాలో నశించింది. నిన్ను మొగుడుగా గౌరవించే కంటే బజారు రౌడీగా గుర్తించడం మంచిది" అంటూ తనని కొడ్తోన్న దెబ్బలకు ఓర్వలేక నానా మాటలు అంది రంగమ్మ.

భార్య తిట్టిన మాటలు విని మళ్ళీ బజారుకు వెళ్ళి సారా దుకాణం వద్ద మరో రెండు బస్తాలు తాగి ఇంటికొచ్చి

"ఇందాక ఏమి కూసావే నా యాలిదానా... ఇప్పుడు మరలా ఏడు... నీ తల్లీ సికగొయ్య." అంటూ వీరేశం అక్కడ ఉన్న చీపురు మడంతో చావ బాదాడు.

ఆ దెబ్బలకు సహించుకోలేని భార్య 'ఇక ఎన్నాళ్ళు ఈడితో కాపురం చేసేది. ఈడు బతికుంటే నా పానానికే ముప్పు. ఈడు లేకపోయినా పనోపాట్లో చేసుకొని బతక వచ్చు' అనుకొని ఇంట్లో ఉన్న కత్తిపీట తీసుకువచ్చి భర్త మెడమీద కొట్టింది.

దాంతో భర్త మెడతెగి ప్రాణం విడిచాడు వీరేశం.

భర్త చచ్చినా లెక్కచేయకుండా ఆ స్పాట్‌లోనే కత్తిపీటను అంటుకొని ఉన్న రక్తంతో తన రెండు చేతులతో కత్తిపీటను భుజాన వేసుకొని పోలీస్ స్టేషన్‌కు వెళ్ళింది. ఆమెను చూడగానే ఎస్.ఐ.కు కంగారు పుట్టుకొచ్చింది.

"ఏంటండీ ఎస్.ఐ.గారూ... అలా కంగారు పడి పోతారు. ఈ అవతారం చూసేనా... మిమ్మల్ని నేను ఏమీ చెయ్యనులెండి. అంత కసాయిదాన్ని కాను. నేను మీ స్టేషన్‌కు ఎందుకువచ్చానో తెలుసా...? నా భర్తను చంపేశాను: కావాలంటే, మా ఇంటికి వెళ్ళి చూసిరండి" అంది రంగమ్మ.

"అయితే నీ భర్తని నువ్వు ఎందుకు చంపావు" అడిగాడు ఎస్.ఐ.

"ఆ వివరాలు మీకు కావాలంటే తరువాత చెబుతాను. ముందు మీరు మా ఇంటికి వెళ్ళి శవాన్ని పరిశీలించి

రండి" అంది.

"కానిస్టేబుల్, ఈమె దగ్గర ఉన్న కత్తిపీట తీసుకొని ఈమెను మన కస్టడీలో ఉంచండి. నేను శవాన్ని చూసి వస్తాను."

"అలాగే సార్..." అంటూ ఆమె దగ్గర ఉన్న కత్తిపీటను అడిగితీసుకొన్నాడు కాని స్టేబుల్...

★ ★ ★

తరువాత ఎస్.ఐ. తన కానిస్టేబుల్స్‌తో కలిసి శవాన్ని చూడటానికి జీప్‌లో వెళ్ళాడు.

ఇంటి వాకిట్లో శవం వెల్లకిలా పడుండి కాళ్ళూ చేతులూ బార్లాచాచి మెడ ఒకపక్కకు వాలి మెడనుండి స్రవించిన రక్తం చిన్న సెలయేరు లా ఆవాకిట్లో ఇంకి పోయినట్లుగా ఉంది.

ఆ వాకిట్లోనే ఇంకా కుడిచేతివైపుగా ఒక చీపురూ రెండు సారా బస్తా పేకట్లు ఖాళీవి ఉన్నాయి. అన్నీ చూసుకొని... వివరాలన్నీ రాసుకొని శవాన్ని శవ పరీక్షకు తీసుకుపోయారు.

పోలీసుల కథనం ప్రకారం... 'తాగివచ్చి భార్యను చిత్రవధ చేస్తూంటే ఆ బాధ భరించలేక ఆమె ఈ పనిచేసి ఉండవచ్చు' అని అనుకొన్నారు.

కాని ఎస్.ఐ. స్టేషన్‌కు వచ్చిన తరువాత వారి కస్టడీలో ఉన్న ఆమెను తన ఆఫీసు రూమ్‌కి రప్పించి తన భర్తను చంపటానికిగల కారణాలు అన్నీ అడగటం మొదలుపెట్టాడు.

"ఏమి చెప్పమంటారు ఎస్.ఐ.గారూ, పెళ్ళి అయి పాతిక సంవత్సరాలయింది. కూలీకి వెళతేనేగాని పొట్టగడవని మాకు సంసారంలో సుఖం లేదండి.

పిల్లాపాప లేకపోయినా చిలకాగోరింకల్లా ఉండ వలసిన మా కాపురానికి ప్రతిరోజూ తాను సంపాదించిన డబ్బు తన తాగుడికే సరిపెట్టుకొని సాయంత్రం ఇంటికొచ్చి నానా మాటలు అంటూ చావబాదేవాడు. అయినా నేను ఆ దెబ్బలు సహించి నా మొగుడితో ఇన్నాళ్ళు కాపురం చేసుకొచ్చాను.

తాను పెట్టి పోషించేది లేకపోయినా... నాజీతం తెచ్చి, కుటుంబ భారాన్ని మోస్తూంటే తిని ఉండలేక ప్రతి రోజు సాయం త్రం ఇంటికి వచ్చి 'ఆడు నీకు రంకు మొగుడు', 'ఈడు నీకు రంకు మొగుడు' అంటూ నాకు రంకు అంటగడుతూ తాగినమైకంలో తానేమి చేస్తున్నాడో తనకే తెలియకుండా నన్ను చావబాదేసేవాడు.

"ఎన్నాళ్ళు నేను ఓపిక పట్టేది. ఎన్నాళ్ళు నేను సహిం చేది. ఈ రోజు తాను కొట్టిన దెబ్బలు చూడండి ఎస్.ఐ.గారూ" అంటూ తన పమిట పక్కకు తొలగించి, జాకెట్టు విప్పి తన వీపు చూపించింది.

నిజంగా తన వీపు మీద పెద్ద పెద్ద బొబ్బలు లేచి ఎర్రగా కమిలిన దెబ్బలు చూస్తూంటే ఎస్.ఐ.కి చాలా బాధేసింది!

"ఐ.సీ." అంటూ తల ఊపాడు.

"ఇలా నన్ను చిత్ర వధచేస్తూంటే ఎన్నాళ్ళు నేను సహించేది చెప్పండి.

ఇలాంటి మొగుడుతో నేనిక బ్రతకలేనేమోననిపించి, ఇక ఈడు ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే అనుకొని దెబ్బలన్నీ పడి వంటవసారాలోకెళ్ళి కత్తిపీట తీసుకొచ్చి నా మొగుడు మెడ నరికేశాను. నా మొగుడు గిలగిలా తన్నుకొని పడిపోయాడు.

ఆ కోపంతో నేను ఈ కత్తిపీట తీసుకొని మీ స్టేషన్‌కు వచ్చేశాను. ఇప్పుడు మీరు నన్ను ఏం చేస్తారో చేయండి. కోర్టుకి తీసుకువెళ్ళి శిక్ష వేస్తారో, న్యాయ విచారణ జరిపి నేను చేసిన అన్యాయానికి మీరు ఏం చేసినా నాకు సంతోషమే.

ఈ కసాయి మొగుడుతో నేను కాపురం చేయలేక ఈ పని చేశాను. ఇప్పుడు మీరు నాకు ఏ శిక్ష విధించినా సరే" అంటూ ముగించింది.

రంగమ్మని చూస్తె తలుపు మూసి కొడ్తే - 'పిల్లి' అయినా తిరగ బడ్తుందన్న విషయం నిజమేనని తెలి సొచ్చింది ఎస్.ఐ.కి!

డా. చిక్కాల భాస్కర్రావు
మోరి - 533 250.

★




# + ముదిరాజ్ మూలికా వైద్యం +

ప్రతీనెల 18వ తేదిలో బాలాజి లాడ్జి, బస్టాండ్ వద్ద, ఆర్మూర్. ఫోన్: 3217

డా॥ బి.ఎల్.ఎన్. ముదిరాజ్
రిజిష్టర్డ్ నం. 551 ఎమ్.ఆర్.ఐ.సి

45 సంవత్సరముల అనుభవముచే వనమూలికలతో తయారు చేయబడ్డ మా ఔషధము ద్వారా దగ్గు, ఉబ్బసం అన్నిరకముల వాతములు ఆయాసము ఆస్తమా, ఇస్నోఫీలియా, తుమ్ములు, ముక్కు నుంచి నీరు కారటం, సర్ది ఊపిరితిత్తులలో నీరు చేరుట, గుండెదడ మరియు అన్నిరకముల చర్మవ్యాధులు, సైనోసైటిస్, అల్సర్, సొమ్మ (మూర్ఛవ్యాధి), చెవిలో చీము కారుట, స్త్రీలకు ఎరువు తెలుపు ఋతుక్రమ నొప్పి, అర్శమొలలు (మూలశంక), బాల్యదశలో వెంట్రుకలు తెల్లబడటం మొదలగు వాటికి మూలికల ఔషధములచే వైద్యం చేయబడును.

డాక్టరును సంప్రదించు వేళలు:
ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు,
2 నుండి 6గం॥ వరకు.

చిన్నపిల్లల ఉబ్బసమునకు ప్రత్యేక చికిత్స కలదు

## క్యాంపులు:-

1వ తేది శ్రీనివాసలాడ్జి, జె.ఎన్. రోడ్, మెదక్. ఫోన్: 61298.
2వ తేది ఇంటర్నేషనల్ లాడ్జి, మెయిన్ రోడ్, పటాన్ చెర్వు ఫోన్: 2334.
2వ తేది గురూస్ లాడ్జి, గుడి దగ్గర, వేములవాడ. ఫోన్: 2616.
3వ తేది ఎల్.జి. రామ్ లాడ్జి, కొత్తబస్టాండ్ వద్ద, జగిత్యాల. ఫోన్: 21111.
4వ తేది రాజశివాజి లాడ్జి, కొత్తబస్టాండ్, హన్మకొండ, ఫోన్: 77839.
5వ తేది ప్రకాష్ లాడ్జి, మార్కెట్‌రోడ్, కరీంనగర్, ఫోన్: 3120.
6వ తేది సంతోష్ లాడ్జి, పరకాల,
7వ తేది హనుమాన్ విశ్రాంతి భవన్, పాత బస్టాండ్, నందిగామ. ఫోన్: 565.
8వ తేది శిల్ప హోటల్ (కృష్ణసాయి), హైదరాబాద్‌రోడ్, భువనగిరి, ఫోన్: 2232.
9వ తేది రవి లాడ్జి, జమ్మికుంట.
10వ తేది ప్రశాంత్ లాడ్జి, కాంగ్రెస్ ఆఫీస వెనుక, ఖమ్మం. ఫోన్: 4446.
11వ తేది సెవెన్ హిల్స్ లాడ్జి, కొత్తగూడెం. ఫోన్ 2313.
12వ తేది సంధ్యా లాడ్జి, బస్టాండ్ ఎదురుగా, మంచిర్యాల ఫోన్: 2204.
13వ తేది విజయశ్రీ భవన లాడ్జి, రైల్వే స్టేషన్ ఎదురుగా, విజయవాడ, ఫోన్: 75667.
15వ తేది డాక్టర్ జి. ముత్తిలింగం, సురేష్ క్లినిక్, గోదావరిఖని, ఫోన్: 4659.
18వ తేది బాలాజి లాడ్జి, బస్టాండ్ వద్ద, ఆర్మూర్, ఫోన్: 2317
20వ తేది నుండి 25వ తేది వరకు శంకర్‌నగర్ దేవాలయం దగ్గర, సిద్ధిపేట, ఫోన్: 3535

మా స్వంత అడ్రస్: డా॥ బి.ఎల్.ఎన్. ముదిరాజ్ (ఆస్తమాస్పెషలిస్టు) రిజిష్టరు నెం: 551.
శంకర్ నగర్ దేవాలయం వద్ద, సిద్దిపేట్, జిల్లా: మెదక్ ఫోన్: 3535

NAGIN ADS - NZB